## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:295 | సోమవారం ,మే 26 ,2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# ఆ రాష్ట్రాల అనుభవాలు వింటుంటే అద్భుతంగా ఉంది

**దిల్లీ:**
ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో దిల్లీలో జరిగిన సమావేశం ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా వారితో కలిసి దిగిన ఫొటోను షేర్ చేసిన ఆయన ఈ కీలక భేటీలో చర్చించిన అంశాల సారాంశాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. "దిల్లీలో ఎన్డీయే సీఎంల కాంక్లేవ్‌లో పాల్గొన్నా. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించాం. నీటి సంరక్షణ, ఫిర్యాదుల పరిష్కారం, అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లను బలోపేతం చేయడం, విద్య, మహిళా సాధికారత, క్రీడలు, తదితర విభిన్న రంగాల్లో చేపడుతున్న ఉత్తమ పద్ధతులను ఆయా రాష్ట్రాలు ప్రదర్శించాయి. ఈ అనుభవాలను వినడం చాలా అద్భుతంగా ఉంది" అన్నారు.
దేశాభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన కీలక ఆవశ్యకతను గుర్తు చేసిన ప్రధాని.. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చూడాలని సూచించారు. ఈ భేటీలో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్య సంరక్షణ, యువత సాధికారత, వ్యవసాయం, సాంకేతికత వంటి కీలక రంగాల్లో బలమైన వ్యవస్థను నిర్మించడంపై మాట్లాడినట్లు పేర్కొన్నారు.

## ఉత్తమ పాలనా పద్ధతులు అవలంబించండి: ప్రధాని సూచన

తమ ప్రభుత్వం చేపట్టనున్న కుల గణన దేశంలో వెనుకబడిన, అణగారిన వర్గాలను అభివృద్ధి దిశగా తీసుకొచ్చేందుకు ఓ కీలక అడుగు అని ప్రధాని మోదీ అన్నట్లు సమాచారం. 'ఆపరేషన్ సిందూర్' విజయం దేశం స్వావలంబన దిశగా సాధించిన విజయాలను పునరుద్ఘాటించిందని, ఇది దేశీయ రక్షణ సాంకేతికత కచ్చితత్వాన్ని చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉత్తమ పాలనా పద్ధతులను అవలంబించాలని ప్రధాని సూచించారు.ఈ భేటీ అనంతరం భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. 'ఎన్డీయే కూటమి కుల రాజకీయాలను నమ్మదు.. కానీ, కుల గణన వివిధ రంగాలలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుంది' అని పేర్కొన్నారు. ఈ భేటీలో సాయుధ బలగాల ధైర్యసాహసాలను, ప్రధాని మోదీ నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ నేతలంతా తీర్మానం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై తీర్మానాన్ని రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, శివసేన నేత, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే ప్రతిపాదించగా.. కులగణనపై తీర్మానాన్ని హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ ప్రతిపాదించారు. ఆపరేషన్ సిందూర్ భారతీయుల ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. మోదీ సాయుధ బలగాలకు మద్దతు ఇచ్చారంటూ ఆయన నాయకత్వాన్ని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాదులు, వారికి మద్దతు తెలిపేవారికి తగిన సమాధానమని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి నివాళులర్పించారు. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి మొదటి వార్షికోత్సవం, సుపరిపాలన అంశాలపైనా ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది.

## కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, కవిత.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు



టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణలో ఏదో జరిగిపోతుందనే చర్చ జోరుగా సాగుతుంది. కొత్త పార్టీ అనే చర్చ అన్ని రాజకీయ పక్షాల్లో నడుస్తుంది. కవిత లేఖతో కాంగ్రెస్‌కు వచ్చే నష్టమేమీ లేదు. కాంగ్రెస్ ఆనాటి నుండి ఈనాటి వరకు బలంగా ఉంది.. భవిష్యత్‌లోనూ బలంగానే ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో బలహీన పార్టీ బీజేపీ. బీఆర్ఎస్ ఉద్యమం పేరుతో బలమైన పార్టీగా అవతరించింది. రాష్ట్ర విభజన కోణంలోనే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. పరిపాలన దక్షతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. వస్తుంది. మతం, హిందుత్వ పేరుతో బీజేపీ అధికారంలోకి వచ్చింది. బలమైన పార్టీలుగా మొదటి స్థానంలో కాంగ్రెస్, రెండో స్థానంలో బీఆర్ఎస్, మూడో స్థానంలో బీజేపీ ఉంది.

2లో..



## కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు.. 7 కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జాం

కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు భక్తులు పోటెత్తారు. పుష్కరాలకు మరొక్క రోజే మిగిలి ఉండటం.. ఆదివారం (మే 25) సెలవు దినం కావడంతో భక్తులు తండోపతండాలుగా క్యూ కట్టారు. కార్లు, బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు కాళేశ్వరం వైపు బారులు తీరాయి. దీంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం మార్గంలో సుమారు 6 నుంచి 7 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది.



## ఈసెట్ ఫలితాలు విడుదల.. 93.87 శాతం ఉత్తీర్ణత నమోదు

హైదరాబాద్,
ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీలో టీజీ ఈసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలక్రిష్ణ రెడ్డి విడుదల చేశారు. ఈసెట్ ఫలితాల్లో 93.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. మెటలార్జికల్ ఇంజినీరింగ్, బీఎస్సీ మ్యాథ్స్, ఫార్మసీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ కుమార్, ఆచార్య చంద్రశేఖర్ పాల్గొన్నారు.బీఎస్సీ మ్యాథ్స్‌లో సంతోష్ కుమార్, కెమికల్ ఇంజినీరింగ్‌లో లెంక తేజ సాయి, సివిల్ ఇంజినీరింగ్‌లో గోల్కొండ నిఖిల్ కౌశిక్, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో శ్రీకాంత్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ కట్లే రేవతి, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో కాసుల శ్రావణి, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్‌లో రాపర్తి చందన, మెకానికల్ ఇంజినీరింగ్‌లో పోతుగంటి కార్తిక్, మెటలర్జికల్ ఇంజినీరింగ్‌లో తోట సుబ్రహ్మణ్యం, మైనింగ్ ఇంజినీరింగ్‌లో కుర్మా అక్షయ, ఫార్మసీలో ఐలి చందన మొదటి ర్యాంకు సాధించారు.



## తాజ్‌మహల్‌లో యాంటీ-డ్రోన్ వ్యవస్థ!

ప్రపంచంలోనే అద్భుత కట్టడాల్లో ఒకటైన తాజ్‌మహల్‌కు ముప్పు తలపెడుతామంటూ ఇటీవల బెదిరింపులు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. గగనతల ముప్పులను దీటుగా ఎదుర్కొనేందుకు అత్యంత అధునాతన యాంటీ-డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు."తాజ్ మహల్ కాంప్లెక్స్‌లో యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. దీనికి 7 నుంచి 8 కి.మీ పరిధిలో పనిచేసే సామర్థ్యం ఉంది. అయితే, ప్రస్తుతానికి ప్రధాన గోపురం నుంచి 200 మీటర్ల పరిధిలోనే ఇది ప్రభావవంతంగా పనిచేస్తుంది.

2లో..

## విశాఖలో మోదీకి స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నాం: సీఎం చంద్రబాబు



అమరావతి: మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్ర మోదీ యోగాంధ్ర-2025 గురించి ప్రస్తావించినందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ లక్ష్యం కోసం ఐక్యంగా ఉన్నారని గుర్తు చేశారు. జూన్ 21 వరకు 100 పర్యాటక ప్రదేశాలతో సహా రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజులపాటు యోగా సెషన్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యోగాను జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు జూన్ 21న విశాఖలో మోదీకి స్వాగతం పలికేందుకు తాము ఎదురు చూస్తున్నామని చంద్రబాబు 'ఎక్స్' లో పోస్టు చేశారు.

## అన్న ఆధిపత్యాన్ని సవాల్ చేయడమే కవిత లక్ష్యం: భాజపా ఎంపీ లక్ష్మణ్



దిల్లీ: భారాసలో ఎలాంటి కోటరీ ఉందో ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలను బట్టి తెలుస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కేసీఆర్‌ను స్వయంగా కుమార్తెనే కలిసే పరిస్థితి లేదని తెలుస్తోంది. కేటీఆర్‌ను సవాల్ చేస్తున్నట్లు కవిత లేఖ, వ్యాఖ్యలు ఉన్నాయి.

## ఆమెను వేశ్యలా చూశారన్న ఆరోపణలు అవాస్తవం



హైదరాబాద్:మిస్ ఇంగ్లాండ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఆమెను వేశ్యలా చూశారన్న ఆరోపణలు అవాస్తవమని ఆయన కొట్టిపారేశారు. ఆమె వ్యాఖ్యలు నిరాధారమన్నారు. తెలంగాణ ఆతిథ్యం నచ్చిందని ఆమె చెప్పారు. తల్లి ఆరోగ్యం బాగోలేదని పోటీ నుంచి తప్పుకున్నారు. ఆమె పట్ల ఎవరు తప్పుగా ప్రవర్తించలేదు" అని జయేష్ రంజన్ చెప్పారు."నేను మిస్ వరల్డ్ నిర్వాహకులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నాను. ఆమె కేవలం చౌమహల్లా ప్యాలస్ డిన్నర్‌లో మాత్రమే పాల్గొంది.

మిగతాది 2లో

# సంపాదకీయం

## ఖండాంతరాలు దాటిన తెలంగాణ ఖ్యాతి



తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా ఉద్యమం నుంచి పురుడుపోసుకున్న పార్టీ బీఆర్ఎస్. కేసీఆర్ నాయకత్వంలో శాంతియుతంగా ఉద్యమాన్ని నడిపి, తెలంగాణ ప్రజలను ఏకం చేసి, వారిలో విశ్వాసాన్ని నెలకొల్పి ఎన్నో కష్టాలకు ఎదురొడ్డి, ఎన్నో అవమానాలను ఎదుర్కొని, ఎన్నెన్నో దీక్షలు చేసి, సమైక్య లాబీయింగ్‌ను జయించి, దేశాన్ని ఒప్పించి స్వరాష్ట్రాన్ని సాధించిన గులాబీ పార్టీ 25వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ శుభ సందర్భంలో బీఆర్ఎస్ వ్యవస్థాపకులు కేసీఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ మంత్రి హరీశ్‌రావుకు, నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ ఎన్నారైల తరపున నా హృదయపూర్వక వందనాలు! తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో ఎక్కడ చూసినా గాడాంధకారమే. వలసల వలపోతలే. అప్పులపాలైన రైతన్నలు, అవి తీర్చలేక ఆత్మహత్యలే కనిపించేవి. చుక్క నీరు కోసం దిక్కులు చూసే పరిస్థితి నాటి తెలంగాణది. అలాంటి తరుణంలో నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో జరుగుతున్న వివక్షపై ధిక్కార స్వరమై గులాబీ జెండా పురుడుపోసుకుంది. ఎవరూ ఊహించని విధంగా ఎన్నో అటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించా రు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలందించి స్వరాష్ట్రాన్ని దేశంలోనే సగర్వంగా నిలబెట్టారు.కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ద కాలం పాటు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టింది. తెలంగాణను ఒక అగ్రగామి రాష్ట్రంగా, దేశానికి రోల్‌మోడల్‌గా కేసీఆర్ నిలిపారు. టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందినప్పటికీ తెలంగాణ శ్రేయస్సే ప్రథమ కర్తవ్యంగా గులాబీ పార్టీ అహర్నిశలు శ్రమించింది. నిత్యం తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అలుపెరగకుండా కృషి చేసింది. తెలంగాణలో హనుమంతుని గుడి లేని ఊరు లేదు, సంక్షేమ ఫలాలు అందని కుటుంబం లేదనే రీతిలో కేసీఆర్ పాలించారు. నాడు అధికారంలో ఉన్నా, నేడు ప్రతిపక్షంలో ఉన్నా తెలంగాణ ప్రజలకు గులాబీ జెండా అండగా నిలుస్తున్నది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అమెరికాతో అవినాభావ సంబంధం ఉంది.కేటీఆర్ అమెరికాలోనే ఉన్నత చదువులు చదివారు. ఉద్యోగం చేసుకుంటూ అక్కడే స్థిరపడతామని అనుకుంటున్న సందర్భంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. దీంతో ఉద్యమ ఆవశ్యకతను గుర్తించి ఉద్యమ రథసారథి కేసీఆర్‌కు అండగా ఉండాలని తన ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణకు వచ్చేశారు. రాష్ట్ర సాధనోద్యమంలో భాగస్వాములయ్యారు. కేటీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ఎన్నారై విభాగం ఎప్పటికప్పుడు తెలంగాణ గళాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఖండాంతరాలకు విస్తృతం చేసింది. ప్రపంచం నలుమూలల్లో నివసిస్తున్నప్పటికీ తెలంగాణే మా తొలి ప్రాధాన్యం.స్వరాష్ట్రం ఏర్పడ్డాక కూడా పార్టీ పిలుపునిచ్చిన అనేక కార్యక్రమాలను ఎన్నారైలు విజయవంతం చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా పార్టీతో మాకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ గర్విస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గనిర్దేశంలో తెలంగాణకు, పార్టీకి సేవలు చేస్తూనే ఉంటాం. ఎన్నారై విభాగం ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే ఉంటాం.రాష్ట్ర సాధన ఉద్యమం, పదేండ్ల పునర్నిర్మాణం వెరసి బీఆర్ఎస్ 25వ వసంతంలోకి అడుగిడిన సందర్భంగా తెలంగాణలోనే కాకుండా ఖండాంతరాల్లోనూ రజతోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా జూన్ 1న యూఎస్ఏలోని డల్లాస్‌లో చరిత్రలో నిలిచిపోయేలా వేడుకలు జరిపేందుకు బీఆర్ఎస్ యూఎస్ఏ విభాగం, అడ్వైజరీ చైర్మన్ మహేష్ తన్నీరు నాయకత్వంలో వేడుకలకు కావలసిన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. పార్టీ నేషనల్ కోఆర్డినేటర్ మహేష్ బిగాల, దిలీప్ కొణతం, శ్రీనివాస్ సురకంటి, శ్రీనివాస్ వీటిని పర్యవేక్షిస్తున్నారు.విదేశాల్లో తెలంగాణ వాణిని వినిపించేందుకు, మన ఘనతలను ఖండాంతరాలకు చాటేందుకు డల్లాస్ వేదిక కానున్నది. తెలంగాణ అవతరణ దినోత్సవాలు, రజతోత్సవాల్లో భాగంగా మన సంస్కృతి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గేయాలు, బతుకమ్మ, కోలాటం తదితర కార్యక్రమాలు ఈ వేడుకల్లో నిర్వహించనున్నారు. అమెరికాలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న తెలంగాణవాదులు, కేసీఆర్, బీఆర్ఎస్ అభిమానులు కుటుంబసభ్యులతో సహా విచ్చేసి తెలంగాణ పండుగను విజయవంతం చేయాలని మనవి.

# కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, కవిత.. జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

కమ్యూనిస్టు పార్టీలు ఉన్నప్పటికీ అధికారంలోకి వచ్చే పరిస్థితిలో లేవు.

**- కేసీఆర్‌తోనే ఉనికి..**

కవిత లేఖతో నష్టం జరుగుతుంది అనేది వారి కుటుంబ వ్యక్తిగత అంశం. కవిత లేఖతో కేసీఆర్ కుటుంబంలో గొడవలు ఉన్నాయని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు భావించే అవకాశం ఉంది. కవిత లేఖ వల్ల బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీ వైపు చూసే అవకాశం ఉంది. కాంగ్రెస్‌లో బలమైన క్యాడర్ ఉండడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కంటే బీజేపీ వైపు చూసే అవకాశం ఉంది. కేసీఆర్ కుటుంబంలో ఉన్న వారు తామే గొప్ప అనే భావన మంచిది కాదు. కేసీఆర్‌తోనే బీఆర్ఎస్ ఉనికి ఉంటుంది. కేసీఆర్ ఉంటేనే కేటీఆర్, హరీష్ రావు, కవిత లీడర్లు.

**- బీజేపీకి ప్లస్ అవుతోంది..**

తండ్రి కూతురుగా కవిత లీడర్‌గా ఎదిగారు. కేసీఆర్‌ను దేవుడు అంటూనే దెయ్యాలు అని సంబోధించడం దేనికి సంకేతం?. కేసీఆర్ దేవుడు అంటూనే కేసీఆర్‌ను రాజకీయ సమాధి చేసేలా కవిత వ్యవహారం ఉంది.కవిత వ్యవహారం చూస్తే తన కొమ్మను తాను నరుకున్నట్టుగా ఉంది. కవిత లీకుల వ్యవహారం బీజేపీని బలపర్చేలా ఉంది. కవిత డిప్రెషన్‌లో ఉండి లేఖ విడుదల చేసినట్లుగా ఉంది. బీఆర్ఎస్ ఉనికిని దెబ్బతీస్తూ బీజేపీని పెంచి పోషించేలా బీఆర్ఎస్ వ్యవహారం ఉంది. లేఖలు, లీకులు మీడియాలో వార్తలకు పనిచేస్తాయి కానీ.. మీ మనుగడ దెబ్బతీస్తుందనే విషయం మర్చిపోతే ఎలా?. బీజేపీకి లేని బలాన్ని బీఆర్ఎస్ ఇస్తుంది. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ అలర్ట్ కావాలి అని హెచ్చరించారు.

**- కవితకు అవగాహన లేదు..**

బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ వైపు తిప్పుకునే వ్యూహం మేము అమలు చేయాలి. దీనిపై పీసీసీ, సీఎంతో మాట్లాడుతాను. నాయకత్వం లేని బీజేపీకి బీఆర్ఎస్ ఎందుకు అవకాశం ఇస్తుందో అర్థం కావడం లేదు. కేసీఆర్ లోతైన ఆలోచన చేస్తాడు. పిల్లలు దారి తప్పారని కేసీఆర్ భావిస్తున్నట్లు ఉంది. తండ్రి గురించి కవితకు పూర్తి అవగాహన లేకపోవడం దురదృష్టకరం. కుటుంబానికి వారసుడు కొడుకే అవుతాడు. కొడుకు లేని పక్షంలో కూతురు వారసురాలు అవుతుంది. కవిత ఏదో రాష్ట్ర రాజకీయాలను తిప్పేస్తుందని కాదు.. కానీ చర్చల వల్ల నష్టం జరుగుతుంది. కేసీఆర్ కూతురు కాబట్టే మీడియాలో కవితకు ప్రాధాన్యత. కవిత లేఖలు.. మా శత్రువు బీజేపీకి ఉపయోగపడుతాయనే మా బాధ’ అంటూ కామెంట్స్ చేశారు.

## ఆమెను వేశ్యలా చూశారన్న ఆరోపణలు అవాస్తవం -

మొదటిపేజీ తరువాయి

మిస్ వరల్డ్ వివాదం.. విచారణకు ఆదేశించిన ప్రభుత్వం..

మరోవైపు, మిస్ వరల్డ్ వివాదంపై తెలంగాణ సర్కార్ విచారణకు ఆదేశించింది. మిస్ వరల్డ్ పోటీలపై మిస్ ఇంగ్లాండ్ మిల్లా మాగీ చేసిన ఆరోపణలపై సీనియర్ ఐపీఎస్ అధికారి షికా గోయల్, ఐపీఎస్ రమా రాజేశ్వరి, సైబరాబాద్ డీసీపీ సాయిశ్రీ ఆధ్వర్యంలో విచారణ చేపట్టింది. మిస్ ఇంగ్లాండ్ ఆరోపణల్లో నిజమెంత? మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు ఇబ్బందులు ఏమైనా ఎదుర్కొంటున్నారా? అన్న దానిపై ఆరా తీస్తున్నారు. ఈ వివాదంపై పూర్తి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నారు.

## కాళేశ్వరం పుష్కరాలకు పోటెత్తిన భక్తులు.. 7 కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జాం

మొదటిపేజీ తరువాయి

ఆదివారం తెల్లవారు జాము నుంచి భక్తులు కాళేశ్వరం కు చేరుకుంటున్నారు. భారీ ట్రాఫిక్ జాం తో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు వర్షం కూడా కురుస్తుండటంతో రహదారుల్లో బురద పేరుకుని వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.భారీ ట్రాఫిక్ జాంతో వాహనాలు చీమల బారుల్లా నిలిచిపోయాయి. కాళేశ్వరం సమీపంలో ఉన్న అంతర్రాష్ట్ర (ఇంటర్ స్టేట్) వంతెన పై ఆగి వున్న కారు ను మరో కారు ఢీ కొట్టింది. కారును ఢీకొట్టి సడెన్ గా ఆగిపోవడంతో నాలుగు వాహనాలు వరుసగా ఒకదానికొక్కటి వెనుక నుండి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్పంగా గాయాలయ్యాయి. క్రమక్రమంగా పెరిగి పోతున్న ట్రాఫిక్ ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. రహదారి నుంచి కాకుండా అడవి మార్గంలో వాహనాలను మళ్లించారు. అక్కడ కూడా కాసేపు ట్రాఫిక్ జాం అవ్వడంతో దగ్గరుండి వాహనాలను క్లియర్ చేస్తున్నారు

## తాజ్‌మహల్‌లో యాంటీ-డ్రోన్ వ్యవస్థ!

మొదటిపేజీ తరువాయి



ఈ ప్రాంతంలోకి ఏదైనా డ్రోన్ ప్రవేశిస్తే.. దాని సిగ్నల్స్‌ను ఆటోమేటిక్‌గా ఇది గుర్తించి జామ్ చేస్తుంది. తద్వారా దాన్ని పని చేయకుండా చేస్తుంది. దీనిని ‘సాఫ్ట్ కిల్’గా చెబుతుంటాం” అని తాజ్‌మహల్ సెక్యూరిటీని పర్యవేక్షించే ఏసీపీ సయ్యద్ ఆరిబ్ అహ్మద్ వెల్లడించారు. ఈ యాంటీ డ్రోన్ వ్యవస్థకు సంబంధించి పోలీసు సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని, త్వరలోనే దీనికోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. మరికొన్ని రోజుల్లోనే తాజ్‌లో ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు.ప్రపంచ వారసత్వ కట్టడాల్లో ఒకటిగా నిలిచిన తాజ్‌మహల్‌ను నిత్యం వేలాది మంది సందర్శిస్తుంటారు. ఇక్కడి భద్రతను ప్రస్తుతం సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ , యూపీ పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. వీరికి అదనంగా అత్యంత అధునాతన డ్రోన్ నిర్వీర్య వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన అధికారులు.. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఇదిలాఉంటే, ఇటీవల భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌లోని ఉగ్ర, సైనిక స్థావరాలపై భారత సైన్యం కచ్చితమైన దాడులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం పాకిస్థాన్ కూడా భారత్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులకు తెగబడింది. అయితే, వీటిని యాంటీ డ్రోన్ వ్యవస్థల సాయంతో భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఇలా శత్రు దాడుల నేపథ్యంలో దేశంలోని కీలక స్థావరాల వద్ద ఈ తరహా చర్యలు




# రైతులు తమ పోలాల,బావుల దగ్గరికి పోయి రావడానికి కాల్వపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

● సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.25) జనసముద్రం న్యూస్

భువనగిరి మండలం వడపర్తి కత్వ నుండి భువనగిరి పెద్ద చెరువులోకి నీళ్లు పోయే రాచకాలపై హన్మాపురం గ్రామంలో రైతులు తమ పంట పొలాలకు పోయి రావడానికి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం రోజున భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో రైతుల పొలాల మధ్య నుండి వెళ్తున్న కాలువను రైతులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం బస్వాపురం ప్రాజెక్టు నుండి వడపర్తి కత్వలోకి నీళ్లు తెచ్చి ఆ నీళ్లను కాలువ ద్వారా భువనగిరి పెద్ద చెరువులోకి పంపియడానికి రైతుల పొలాల మధ్యన నుండి కాలువను వెడల్పు లోతు చేసినప్పుడు కాల్వ అవతల భూములు ఉన్న



రైతులు,వృత్తిదారులు తమ పొలాల దగ్గరికి తమ ఆవుల,మేకల,గొర్రెలు,గేదెల దగ్గరికి ఏవిధంగా వెళ్తారో నన్న విషయాన్ని పాలకులు,అధికారులు ఎందుకు గమనించలేదని ప్రశ్నించారు.దాదాపు పది మందికి పైగా రైతులు 60 ఎకరాల పైగా భూములు,చెరువు కుంట అనేక రకాలైన వ్యవసాయ భూములు కాలువ అవతలి భాగంలో ఉన్నాయని అన్నారు.తమ పంట పొలాలను సేద్యం చేసుకుని,పాలు పిండుకొని,చెరువులో మత్స్యకారుల చాపలు పట్టుకొని,గొర్ల మేకల పెంపకం దారులు తమ గొర్రెలను మేకలను పెంపడానికి చెరువులోకి వెళ్లి వస్తూ తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు.మరి ఇలాంటి పరిస్థితులలో బ్రిడ్జి లేకపోతే కాలువను దాటి ఎట్లా పోయి వస్తారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం సోమ రాములు,పన్నాల భాస్కర్ రెడ్డి మరియు పొన్నాల హరినాథరెడ్డి పొలాల మధ్య నుండి వెళ్లిన కాల్వపైన తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నర్సింహ డిమాండ్ చేశారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ మాట్లాడుతూ రైతులకు సాగు నీరు ఇచ్చే పేరుతో తమ పంట పొలాల దగ్గరికి వెళ్లకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా అడ్డుకోవడం అడ్డంగా కాలువ తీయడం ఎట్లా కరెక్టని ప్రశ్నించారు. ఆనాడు చిన్న కాలువ ఉంటే ఆ కాలువ దాటి రైతులు,వృత్తిదారులు తమ తమ పనులను వస్తు పోతూ చేసుకునేవారని ఈనాడు పెద్ద కాలువ తీసి దానిమీద దాటడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే ఎట్లా అని ఆవేదన వెలిబుచ్చారు.ఇప్పటికైనా తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని,నిర్మాణం చేపట్టే వరకు కాల్వ పనులను ఆపాలని లేకపోతే కాల్వ పనులను అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని,కాల్వ పనులను చేపడుతున్న కాంట్రాక్టర్ను వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మోటే ఎల్లయ్య,శాఖ సభ్యులు దయ్యాల మల్లేశం,గ్రామ రైతులు సోమ రాములు, మల్లయ్య, అంజయ్య, రాజేష్, మహేష్, శివ, ప్రభాకర్, పద్మ, పన్నాల పద్మారెడ్డి, నర్సిరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం.

● నిర్వహిస్తున్న ఎల్కతుర్తి కమిటీ సభ్యులు...

జనసముద్రం న్యూస్ మే 25 ఎల్కతుర్తి మండలం

త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారాన్ని హనుమకొండ జిల్లా చింతగట్టు క్యాంపు పరిధిలోని భీమారం ఆదివారము రోజున విస్తృతంగా దైవ జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ సభ్యులు మాట్లాడుతూ. దైవ జ్ఞానం ప్రకారం కులాలు



అహేతుకం అని. మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత. త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని. జీవాత్మ. ఆత్మ. పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం. బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్, శ్రీరామోజు సతీష్ చారి, రాకేష్ , సిద్ధార్థ్, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, స్రవంతి, శ్రీలత, అనూష, దివిజ, రిసాన్, మోక్షజ్ఞ, దైవ జ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు

# తహసీల్దార్ ను బెదిరించి రూ.98 వేలు కాజేసిన దుండగుడు

● టేకులపల్లి మండలంలో ఘటన

● రూ.2 లక్షలు ఇవ్వకుంటే లంచం కేసులో ఇరికిస్తానంటూ బెదిరింపు

జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

తాను అవినీతి నిరోధకశాఖ అధికారినని, లంచం కేసులో ఇరికిస్తానని బెదిరించడంతో టేకులపల్లి తహసీల్దార్ గుర్తు తెలియని వ్యక్తికి రూ.98 వేల డబ్బు ముట్టజెప్పాడు. టేకులపల్లి తహసీల్దార్ ముత్తయ్యకు శనివారం గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. తాను అవినీతి నిరోధక శాఖ అధికారినంటూ అతడు పలకరించాడు. మీ కార్యాలయ ఆర్ఐ కొద్ది సేపటి క్రితం లంచం తీసుకుంటూ మాకు పట్టుబడ్డాడని, ప్రస్తుతం మా అదుపులో ఉన్నాడు. రూ.2 లక్షలిస్తే నిన్ను కేసులో ఇరికించకుండా వదిలేస్తా అని బెదిరించాడు. ఈ నెలాఖరుతో ఈ తహసీల్దార్ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సమయంలో కేసులు, ఇతర చిక్కులెందుకని ఆయన భయపడ్డారు. మంజుగౌరి అనే వివరాలతో ఉన్న 74832 47988 నంబరుకు నాలుగు దఫాలుగా రూ.98 వేలు పంపించారు. కాసేపటికి తేరుకోని తన గిర్దావరు ఫోన్ చేశారు. గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి కాల్ కాన్ఫరెన్స్ మీతో మాట్లాడించారు. ఏసిబీ దాడి గురించి నాకేం తెలియదని ఆయన సమాధానమిచ్చాడు. మోసగాడు చాకచక్యంగా ఇద్దరినీ బురిడీ కొట్టించాడని తహసీల్దార్ గ్రహించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదిచ్చారు. పదవి విరమణ సమయంలో ఇబ్బందులెందుకనే ఉద్దేశంతో మోసగాడు చెప్పినట్టు డబ్బు పంపించానని ఫిర్యాదులో తెలిపారు, విచారణ కొనసాగుతుంది.

# పోచమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణ భూమి పూజ నిర్వహించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.25) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణం కొరకు ఆదివారం రోజున దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ దాత గోలి పింగల్ రెడ్డి భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్,మాజీ జెడ్పీటీసీ భాషబోయిన పెంటయ్య ముదిరాజ్,తాజా మాజీ సర్పంచ్ కడెం లత రాజేష్ బాబు,మాజీ ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్,మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి,సింగిల్ విండో మాజీ చైర్మన్ వాకిటి సంజీవ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు దేశం ముత్యాలు గౌడ్,కడెం చంద్రశేఖర్,మాజీ ఉపసర్పంచులు కడెం సాయిలు,కనకబోయిన గోపాల్,మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్లు దేశం శ్రీనివాస్ గౌడ్,గార్లపాటి కృష్ణమూర్తి,జల్లి అంజయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చీర అయిలయ్య,హైస్కూల్ మాజీ చైర్మన్ కనకబోయిన రాజమల్లేష్,మాజీ వార్డు సభ్యులు చింతల సుదర్శన్ రెడ్డి,రామిడి ఎల్లారెడ్డి,పెంటబోయిన రాము,పంజాల రమేష్ గౌడ్,కడెం జంగయ్య,భాషబోయిన రమేష్,కడెం ఉమాదేవి,పాండురంగం,దేశం



శ్రీకాంత్ గౌడ్,ఆలయ అర్చకులు నేరాళ్లపల్లి ఆంజనేయ శర్మ,సురేష్ శర్మ,గ్రామ పెద్దలు బండమిది జంగయ్య గౌడ్,ఎర్కాలి బిక్షమయ్య గౌడ్,పెంటబోయిన ఎట్టయ్య,ఎర్కాలి బిక్షపతి గౌడ్,అరుముళ్ల జహంగీర్,అరుముళ్ల బాలరాజ్,పెంటబోయిన పెంటయ్య,దొడ్డి పెంటయ్య,చంద్రగాని కొండల్ గౌడ్,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,పంజాల పెద్ద శ్రీనివాస్ గౌడ్,ఉప్పల ఈశ్వర చారి,అరిగె వెంకటేష్ ముదిరాజ్, పద్మ వెంకటేష్,బొబ్బిలి అంజయ్య,పొన్న శ్రీనివాస్,చెరుకు బాలరాజ్,చెరుకు భాస్కర్,చిన్నగాళ్ల అశోక్,కడెం బీరప్ప,గాండ్ల కృష్ణ,కనకబోయిన నాగరాజ్,ఎర్కాలి వెంకటేష్ గౌడ్,వాట్నాల విజయసింహ రావు,గాండ్ల రవి,దూసరి మహేష్,చంద్రగాని నర్సింహా,బొబ్బిలి సాయి కుమార్,కడెం కిరణ్,కడెం చిన్న ఐలయ్య,అల్లదుర్గం మల్లేష్,బత్తుల చంద్రశేఖర్,దొడ్డి శ్రీనివాస్,అల్లదుర్గం యాదగిరి,పెంటబోయిన నర్సింహా,జవాజీ



వెంకటేష్,ఆలయ కమిటీ సభ్యులు,ఉప్పల కృష్ణమా చారి,ఆడెపు ఆంజనేయులు,వట్నాల వెంకటేష్,అల్లదుర్గం రాజశేఖర్,రామిడి మాధవ రెడ్డి,కడెం శ్రీకాంత్,వట్నాల పవన్ కుమార్,రంగ సాయి గణేష్,బండమిది భరత్,తదితరులు పాల్గొన్నారు.

# ధారా బాలరాజు మృతి బాధాకరం: డా.కోట రాంబాబు



జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :

మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధారా బాలరాజు గుండెపోటుతో ఆదివారం నాడు అకాల మరణం చెందాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ కోట రాంబాబు అత్కూరు గ్రామంలో వారి మృతదేహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిబద్ధత కలిగిన నాయకుడుని కోల్పోయాము అని, వారి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాన్ని ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాంబాబు వెంట యన్నం కోటేశ్వరరావు, పి ఏ సి యస్ చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, మాదాల రాంబాబు, నాగిరెడ్డి, పగిడిపల్లి దేవిడ్, బండి వెంకటేశ్వర్లు, మీనుగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# బాలరాజు పార్థివదేహానికి నివాళు లర్పించిన డిప్యూటీ సీఎం భట్టి



● సతీమణి మల్లు నందిని విక్రమార్క

జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:

ఆదివారం నాడు మధిర పట్టణంలో ఆత్కూరు గ్రామంలో మల్లు భట్టి విక్రమార్క, ప్రధాన అనుచరుడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతికి గురైన మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని దంపతులు హుటాహుటిన హైదరాబాదు నుండి మధిర చేరుకొని బాలరాజు పార్దివదేహానికి నివాళులర్పించి,కన్నీటి పర్యంతమయ్యారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మేమున్నామనే భరోసా ఇచ్చారు దారా బాలరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న సుజాత రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైలట్ విట్టల్ రెడ్డి



జనసముద్రం ప్రతినిధి పెద్దెముల్ (మే26)

అనారోగ్యంతో బాధపడుతున్న కోటిపల్లి మండలం ఇంధోల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువనాయకులు తూర్పులింగారెడ్డి పెద్దమ్మ సుజాత రెడ్డిని కుమారుడు మైపాల్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తండ్రి పి.విఠల్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం రెడ్డి వీరితోపాటు పట్లోళ్ల నరసింహులు, పాండురంగారెడ్డి, తూర్పులింగారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,చందు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్మిట్కల్ నూతన మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన పివిఆర్ దంపతులు

జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే26)



ఈరోజు తాండుర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి గారి నివాసంలో కర్ణాటక రాష్ట్రం సేడం నియోజకవర్గం గుర్మిట్కల్ నూతన మున్సిపల్ చైర్మన్ శ్రీ రవీందర్ రెడ్డి పాటిల్ మరియు వారి శ్రీమతి జయశ్రీ ని పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి పి విటల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం రెడ్డి ఇట్టి కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,మహిళా కన్వీనర్ శకుంతల,సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు,పాండురంగా రెడ్డి,మల్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,చందు ముదిరాజ్,శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# డా.బాబాసాహెబ్ అంబేద్కర్ ఆధునిక భారతదేశం మరియు భారత రాజ్యాంగ పితామహుడు

- **బోగా అర్జున్(అధ్యక్షుడు,జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థి సంఘం,ఘట్‌కేసర్(1971-1972)**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.25)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:–
ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 215వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా బోగా అర్జున్ (అధ్యక్షుడు,జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థి సంఘం,ఘట్‌కేసర్ (1971–1972 ) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.బోగా అర్జున్ మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం.ఈరోజు భారత దేశ ప్రజలు అందరూ సుఖ శాంతులతో ఉన్నారు అంటే డా.బాబాసాహెబ్ అంబెద్కర్ అందించిన భారత రాజ్యాంగం వల్లే అని తెలియజేసారు.ప్రపంచం మొత్తం భారత దేశం వైపు చూస్తుంది అంటే భారత దేశం యొక్క ప్రజాస్వామిక విలువలవల్లే ఆ ప్రజాస్వామిక విలువలు అందించింది భారత రాజ్యాంగం అని తెలియజేసారు.ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు.ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.బోధిసత్వ డా బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన బుద్ధుడు మరియు అతని మతం యొక్క భవిష్యత్తు మే 1950





లో గురుంచి తెలియజేసారు మీసాల అరుణ్ కుమార్.బుద్ధ జయంతి (బుద్ధుడు పుట్టిన,జ్ఞానోదయాన్ని పొందిన మరియు మహా పరినిర్వాణం చెందిన రోజు) ప్రపంచ చరిత్రలోనే ఇలాంటి మూడు సంఘటనలు ఒకే రోజు మరే ఇతర మహా పురుషుని యొక్క జీవితంలో జరుగలేదు. ప్రాణుల యొక్క దుఃఖాలు రాకుమారుడు సిద్ధార్థుడిని రాజ భవనం నుండి బయటకు తీసుక వచ్చి బిక్షను అడుక్కునే ఒక తపస్విగా చేశాయి.దుఃఖాలన్నింటిని దూరం చేసే నిర్వాణ మార్గాన్ని కనుక్కోవాలను మంచి ఉద్దేశ్యంతో రాజకుటుంబములోని అన్ని రకాల సుఖాలను త్యాగం చేసి ఎంతో కష్ట సాధ్యమైన తపస్వి జీవితాన్ని ప్రారంభించాడు.జననం,వృద్ధాప్యము,రోగము,మర ణము మొదలగు అనేక రకాల దుఃఖాలను దూరం చేసే మారాన్ని కనుగొనుటకు పరిశోధనను ప్రారంభించాడు.ఇక్కడ నుండే బౌద్ధం పుట్టింది.బౌద్ధం యొక్క పుట్టుక అన్ని ప్రాణుల పట్ల ప్రేమ మరియు కరుణతో ప్రారంభం అవుతుంది.అలాగే దీని విజయం అన్ని ప్రాణుల ముఖ్యంగా మానవుల దుఃఖ విముక్తి పై ఆధారపడి ఉంది.ఇదే దీని ముఖ్య లక్షణం. మానవుడు వ్యక్తిగతమైన ఏ రకమైన దేవునికి ప్రార్ధన చేయనవసరం లేకుండానే, ఏ పూజలు చేయకుండానే తన యొక్క స్వయంకృషితో, ప్రయత్నంతో ముక్తిని సాధించవచ్చు అని బుద్ధుడు బోధించాడు.భవిష్యతులో,భారత దేశంలో కూడా ప్రబుద్ధ భారత నిర్మాణం జరుగుతుంది అని తెలియజేసారు.అంబేద్కర్ 1956 అక్టోబర్ 14 న నాగ్పూర్ లోని దీక్షభూమిలో బహిరంగంగా మతం మార్చారు.అదే వేడుకలో ఆయన అనుచరులు సుమారు 4,00,000 మంది బౌద్ధమతంలోకి మారారు.నాగ్పూర్ తరువాత,16 అక్టోబర్ 1956 న,అంబేద్కర్ మళ్ళీ చంద్రపూర్ వద్ద తన అనుచరులలో 4,00,000 మందికి బౌద్ధమతాన్ని ఇచ్చాడు అని వివరించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.ఈ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేశారు.రోజు సూక్తి చెప్పారు లలిత్:మనస్సును పెంపొందించుకోవడం మానవ ఉనికి యొక్క అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్(అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం),బండారి రాందాస్ (అధ్యక్షుడు,అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్లుఎస్ కాలనీ),కె సత్యం,మీసాల రాజేష్ కుమార్ (అద్యక్షులు,ఎస్ సి సెల్,బిఆర్ఎస్ పార్టీ,పోచారం మున్సిపాలిటీ),వై వెంకటేశ్వర్లు, బాలనగరం గణేష్ గౌడ్,ఈ జగదీష్, తోక శ్రీరామ్, ఎస్ కృష్ణం రాజు, సి.నిఖిల్, సి.ఉపేందర్, ఈ విష్ణు,లలిత్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుకు గురై కాంగ్రెస్ నాయకుడు మృతి

జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి :
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధారా బాలరాజు (52) ఆదివారం ఉదయం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం ద్విచక్ర వాహనం పై ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో బండిమీద నుంచి కింద పడినట్లు సమాచారం.దీనిని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన మధిరలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ఆత్కూరు గ్రామంలో ఆర్ఎంపీ వైద్యునిగా జీవన ప్రస్థానాన్ని ప్రారంభించిన దారా బాలరాజు సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు.తొలుత మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి అనుచరునిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఈయన ఆ తర్వాత 2009 నుండి మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరులుగా కొనసాగుతున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో పదవి చేపట్టిన ఎస్సీ సెల్ మండల బాధ్యతలు నేటి వరకు ఆయనే కొనసాగిస్తుండడం తెలిసిందే. డిప్యూటీ సీఎం అనుచరునిగా కోట్ల రూపాయల నిధులతో



ఆత్కూరు గ్రామ అభివృద్ధిలో, పార్టీ విస్తరణలో ప్రజా సంక్షేమ పథకాల అమల్లో నాయకునిగా ప్రజల మధ్య ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేకతను సాధించుకున్నారు. మధిర మండలంలో జరిగే పార్టీ కార్యకలాపాలలో తాను పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులలో ఒకనిగా తన స్థానాన్ని పదిల పరుచుకున్నారు. దారా బాలరాజు మృతి చెందాడన్న వార్త కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆత్కూరు గ్రామంలో ఆయన కుటుంబంలో విషాదఛాయలు నింపాయి. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు.దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిప్యూటీ సీఎం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సతీమణి మల్లు నందిని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ విషయం పై కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడిన వారు మధ్యాహ్నంలోగా మధిరకు రానున్నట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీ సంతాపం.. దారా బాలరాజు ఆకస్మిక మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకట రమణ గుప్తా, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నిడమానూరు వంశీ, మాజీ జెడ్పీటీసీ సూరం శెట్టి నాగభూషణం, కర్నాటి రామారావు, పాటిబండ్లసత్యంబాబు, అద్దంకి రవి, మల్లాది వాసు, రంగా హనుమంతరావు లతో పాటు పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అలాగే పార్టీకి చెందిన నాయకులు శీలం వెంకటరెడ్డి, మిరియాల కాశి, తలుపుల వెంకటేశ్వర్లు, మైలవరపు చక్రి, కొన దనికుమార్, మునుగోటి వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు గ్రామస్తులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు. ఆత్కూరు గ్రామంలో ఆయన నివాసం వద్ద విషాద ఛాయలు నెలకొన్నాయి.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకే కంటి వైద్య శిబిరాలు ఎల్ఎన్ఆర్

- **ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలి**
- **పెద్దముల్ లో వైద్య శిబిరానికి విశేష స్పందన**
- **200మందికి కంటి పరీక్షలు, 50మంది ఆపరేషన్లు నిమిత్తం హైదరాబాద్ కి తరలింపు**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (మే26)
శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాలను పేదలు సద్వినియో గం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ A బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్ఎన్ఆర్ యువసేన





వ్యవస్థాపకుడు లోంక నర్సింలు పేర్కొన్నారు.పెద్దెముల్ మండల కేంద్రంలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి డాక్టర్లు క్యాంపుకు వచ్చిన రోగులకు కంటి వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు.ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.కంటి సమస్యతో బాధపడుతున్న ప్రజలు చికిత్సలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరొకవైపు తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృ తంగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్,మాంబాపూర్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహేష్ ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు సంగమేశ్వర్, లోంక రాములు వెంకట్ విజయ్ వెంకట్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే26)
హైదరాబాద్ లో జరిగిన బషీరాబాద్ మండలం కొర్విచెడ్ ఘని గ్రామ వాస్తవ్యులు లక్ష్మణ్ రావ్ సోదరుని కుమార్తె వివాహ వేడుకలో మరియు కుల్కచర్ల మండలం తిర్మాలపూర్ గ్రామ వాస్తవ్యులు చెల్లాపురం వెంకటయ్య మనుమని డోలారోహణ వేడుకలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి వీరితో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే26)
తాండుర్ మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి కూతురు సారి ఫంక్షన్ లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి దంపతులు మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి వీరితో పాటు బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి,పట్లోళ్ల నర్సిములు, శ్రీనివాస్ రెడ్డి,రమేష్ తధీతరులు పాల్గొన్నారు.

# రాక్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం






- **ముఖ్యఅతిథులు హాజరై ప్రారంభించిన గోలి పింగల్ రెడ్డి,పొట్టోల శ్యామ్ గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.25) జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండలం రాఘవపురం గ్రామంలో రాక్ వుడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,స్కూల్ చైర్మన్ రామానాయుడు.ఈ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య గౌడ్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,మాజీ ఎంపిటిసిలు బండారి ఆగమయ్య గౌడ్ ,బొమ్మగోని బసవయ్య గౌడ్,పంజాల వెంకటేష్ గౌడ్,భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి,మాజీ సర్పంచులు బెజ్జంకి నరేందర్ రెడ్డి,రక్తాని కృష్ణ,మన్నె రాజేందర్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్,అధ్యక్షులు ఎండి మోయిన్,తుమ్మల నరసింహారెడ్డి,అంబటి చంద్రయ్య,వాకిటి యాదిరెడ్డి,ఆల్వా రామకృష్ణారెడ్డి,బీబీనగర్ మండల వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామాల పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు,బీబీనగర్ మండలం పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు వచ్చే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం

- ప్రతి నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**కడప, జనసముద్రం న్యూస్ మే 25:** కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ప్రజలకు మెరుగైన రవాణా, సౌకర్యం కల్పించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కడప పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహచర మంత్రులతో కలిసి మహానాడుకు వచ్చే ప్రజలకు వాహన మరియు భోజన వసతులపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ఈనెల 27, 28, 29 తేదీ కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరుగుతుందన్నారు. వీరందరినీ దృష్టిలో ఉంచుకొని మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గ నుంచి ప్రత్యేక బస్సు వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వాహనాలలో వచ్చే వారికి ప్రత్యేక వాహన పార్కింగ్ లు భోజన వసతులు తదితర ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మహానాడు కార్యక్రమంలో ఎటువంటి చిన్న సమస్య కూడా తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సంబంధిత నిర్వాహకులకు మంత్రివర్యులు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మంచినీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల సహకారంతో మంచినీటి సమస్యపై తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. భోజనం ఏర్పాట్లకు సంబంధించి ప్రత్యేక బార్ కేడింగ్ సిస్టం ఏర్పాటు చేసి ఎటువంటి తోపులాటలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నామ మాత్రపు ప్రభుత్వ చలివేంద్రం




- ఒక్క రోజుతో కుండలు ఖాళీ పట్టించుకోని అధికారులు

**ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ మే 25** ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి చిన్న ఊరంపాడు , ఓబులవారిపల్లె క్రాస్ రోడ్డు నందు నామమాత్రపు చలివేంద్రం ఏర్పాటు చేసి ఒక్కరోజు మంచినీటి చలివేంద్రం గా వ్యర్థాలతో కూడిన చలివేంద్రంగా కంటికి కనిపిస్తుంది పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా చలివేంద్రం కొనసాగుతున్నది ఈ చలివేంద్రము నందు మంచినీరు కూడా వారం రోజుల క్రితం పోసినదిగా కనిపిస్తున్నాయి త్రాగుటకు వచ్చినవారు వ్యర్థాల మధ్యన ఉన్న వారం రోజుల క్రితం పోసిన నీరు చూసి నాలుక తడుపుకుంటూ కాళీ బానలుగా గుర్తిస్తూ చలివేంద్రంలో నీరు లేక గుటికలు మింగుతూ ఎంతోమంది వందలాదిమంది ప్రయాణికులు ఇచ్చుట నుండి వెళుతున్నారు శుభ్రతను పాటించి మంచినీటిని ఏర్పాటు చేయండి మహాప్రభువు అంటున్న వందలాదిమంది ప్రజలు ప్రయాణికులు.

# ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి

- టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి



**చిన్నమండెం, జనసముద్రం న్యూస్ మే 25:-** రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందని టిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, దేవగుడిపల్లె నందు కస్తూరిబా బాలికల గురుకుల జూనియర్ కళాశాల భవన నిర్మాణాలకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి తనయుడు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు నిశ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని పేద విద్యార్థుల మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా చిన్నమండెం మండలంలో 1.60 కోట్ల రూపాయలతో కస్తూర్బా బాలికల గురుకుల జూనియర్ కళాశాల భవన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరి మంచి విద్యను అభ్యసించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నమండెం మండల ప్రజలు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి గారికి పూల బొకేలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొండకొండమ్మ చల్లని దీవెనలతో ప్రజలందరికీ మంచి జరగాలి...



- విందులో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి...

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 25** రాయచోటి మండలం శిబ్యాల గ్రామం రెడ్డివారి పల్లి లో తెలుగుదేశం పార్టీ నాయకులు గంగిరెడ్డి దొండకొండమ్మ మొక్కుబడిలో భాగంగా ఇచ్చిన విందు కార్యక్రమంలో ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.వారికి వారి కుటుంబ సభ్యులు గణస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రతి ఏడాది కూడా దొండకొండమ్మ తల్లి జాతరను ఎంతో వైభవంగా జరుపుకోవడం చాలా అభినందనీయమం అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానుకు పాల్గొన్నారు.

# వేడుకగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం



**ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్,మే 25:** ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన 1993-94 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకగా సాగింది. 30 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు, ఆనాటి ఉపాధ్యాయులతో కలిసి కార్యక్రమంలో పాల్గొనగా చిరునవ్వుల పలుకరింపులు, ఆత్మీయ ఆలింగనాలతో కార్యక్రమం సందడిగా సాగింది. తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ఆనాటి ఉపాధ్యాయ బృందాన్ని పూర్వ విద్యార్థులు బాణాసంచా వెలుగుల మధ్య వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అమరులైన ఉపాధ్యాయులు లూర్తురెడ్డి, నిర్మల తదితరులతో పాటు మరణించిన విద్యార్థులను గుర్తుకు చేసుకొని నివాళులర్పించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకట లక్ష్మమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమె అదేస్థానంలో ఉంటూ విద్యార్థుల ఉన్నతిని కోరుకునే ఉపాధ్యాయుడి పట్ల విద్యార్థులకు ఎనలేని గౌరవం ఉంటుందన్నారు. అంతటి గౌరవాన్ని అందిస్తున్న ఆనాటి విద్యార్థులకు ఆయన ఆశీస్సులు అందించారు. అనంతరం ఉపాధ్యాయులు బాలమ్మ, సాంబశివారెడ్డి, నారాయణరెడ్డి, గోపికృష్ణ, విజయకుమార్, రాజంపేట మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్, వైసీ సుబ్బరాయుడు, భారతి తదితర ఉపాధ్యాయులందరూ మాట్లాడి విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం విద్యాబుద్ధులు చెప్పి తమ ఉన్నతికి సహకరించిన ఉపాధ్యాయులను ఆనాటి విద్యార్థులు ఘనంగా సత్కరించారు. మరువలేని మధురజ్ఞాపకం అంటూ అందరూ కలిసి గ్రూప్ ఫొటో దిగారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, నాగరాజు,గణేష్, పెంచలయ్య, సుబ్బారామిరెడ్డి, మురళి రెడ్డి, బాలా త్రిపుర సుందరి, గౌసియా, హైమావతి తదితరులు సమన్వయం చేశారు

# ఘనంగా “నవరసాల పౌరాణిక నాటక ప్రదర్శనం”



**జనసముద్రం న్యూస్ మే 25 (పామిడి రూరల్)** మండల పరిధి లోని సొరకాయల పేట గ్రామంలో పామిడి స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయం ఆధ్వర్యంలో సృజనాత్మక ప్రభుత్వ తెలుగు భాష సంస్కృతిక శాఖ సహాయసహకారంచే శనివారం రాత్రి పంచరత్నాలు అను పౌరాణి నాటక ప్రదర్శనము ఎంతో అంగరంగ వైభవోపేతంముగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యం. దేవరాజు, నెమల్లపల్లి సుంకన్న, నవీన్ కుమార్, డోన్ శివ సంగీత వాయిద్యములు ఆలపించగా, పుంజా కృష్ణారావు,టి.నాగరాజు, బెస్త ఓబులేష్ , చెన్నయ్య, పరమేశ్వరరెడ్డి, నరహరి,నారాయణరెడ్డి వన్నూరప్ప, అనిత కుమారి, పోటీపడి వారి గాన మాధుర్యంచే నటనాచాతుర్యముతో అంగరంగ వైభవోపేతంగా అలరించి ఆలపించి చూపరులను ఉద్రూత లూగించారు. గొప్ప గాయకులను చూచుటకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నాను. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని నాటకాలు చూసి తన్మయం చెందారు. సుబ్రమణ్యం, లక్ష్మయ్య,మాజీ సర్పంచ్ రామయ్య, రామంజి, హనుమంతు రెడ్డి,సంజీవరెడ్డిలు రంగస్థలం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమన్ని

# మహానాడు ఏర్పాట్ల

నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు మాజీ మంత్రివర్యులు చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు గారు రాజంపేటకు విచ్చేయుచున్నారు కావున రాజంపేట నియోజకవర్గ టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పసుపు సైనికులు ప్రతి ఒక్కరూ ఏబి చంద్రారెడ్డి కళ్యాణ మండపము నందు జరుగు మహానాడు ఏర్పాట్లపై పలు సలహాలు సూచనలు చర్చించడానికి ప్రతి ఒక్కరూ హాజరు కావలసిందిగా కోరడమైనది.

**ఇట్లు.**
**రాజంపేట టిడిపి కార్యాలయం**

# ఈనెల 26న సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- అర్జీలను meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు.....
- అర్జీల పై సమాచారం కొరకు మీకోసం కాల్ సెంటర్ నెంబర్ 1100 ను సంప్రదించగలరు....
- ....జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి




**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 25:** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ఈనెల 26న సోమవారం ఉదయం 10.00గం.ల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి తో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని, వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబర్ను సంప్రదించగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు.

# పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అందుబాటులో రమేష్ కుమార్ రెడ్డి

- మే 26 కార్యకర్తల కోసం ఇంటి వద్ద ఉంటున్న వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి రమేష్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 25** పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు, అభిమానుల కోసం ఇంటి వద్దనే అందరికీ అందుబాటులో ఉంటున్న వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చే అభిమానుల కోసం అందుబాటులో ఉండి వారి ఆనందంలో పాలుపంచుకోవాలని నిర్ణయించినట్లు వైఎస్సార్సీపి పార్టీ వర్గాలు తెలియజేశాయి

# రెడ్ క్రాస్ భవన నిర్మాణం మరియు బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ జిల్లా శాఖ అభ్యర్ధన మేరకు రెడ్ క్రాస్ జిల్లా కార్యాలయం,బ్లడ్ బ్యాంక్ భవనాల నిర్మాణం కోసం భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. జిల్లా కమిటీ చైర్మన్ డాక్టర్.గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థకు రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో సొంత భవనాలు ఉన్నాయని. పలుచోట్ల బ్లడ్ బ్యాంకులు కూడా ఉన్నాయన్నారు. మన జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ కు కార్యాలయంతో పాటు బ్లడ్ బ్యాంక్ లేక అత్యవసర సమయంలో రక్తం కావాల్సిన వారికి,తలసేమియా బాధితులకు సహాయ, సహాకారాలు అందించడంలో చాలా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.ప్రభుత్వం గనక స్థలం కేటాయించినట్టయితే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో కార్యాలయ భవనం,బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా స్థలం కేటాయించేందుకు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి గారిని కోరారు.ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. బ్లడ్ బ్యాంక్ జిల్లా ప్రజలకు చాలా అవసరమని త్వరలోనే అందరికీ అందుబాటులో ఉండే స్థలాన్ని చూసి బ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి స్థలం కేటాయించడానికి ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తీ,జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ,డివిజన్ కమిటీ చైర్మన్ సద్ది వెంకట్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.మహేందర్ రెడ్డి,జిల్లా కోశాధికారి డి.అంజయ్య,రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్.శేక్.హమీద్ పాశ,ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్,పక్కిర్ కొండల్ రెడ్డి,మహమ్మద్ ఇలియాస్,చల్ల గురుగుల రఘుబాబు,లియాక్ అహ్మద్,పట్టణ కమిటీ చైర్మన్ ఎల్లంకి పురుషోత్తం రెడ్డి,కె.చంద్ర శేఖర్,బి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.25) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం మగ్దుంపల్లి గ్రామ వాస్తవ్యులు (సాయి తేజ ఎంటర్ ప్రైజెస్ బీబీనగర్) పలుగుల శ్రీనివాస్,పలుగుల పవన్ కుమార్ ల మాతృమూర్తి స్వర్గీయ పలుగుల వెంకటమ్మ దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారాయణ,సన్నీ బోయిన ప్రసాద్,ఓవల్ దాస్ వీరేశం,ఎర్రబోతు శ్రీనివాస్,నాంపల్లి ముత్యాలు,కాసుల రఘునందన్ గౌడ్,ఎండి మోయిన్,తుమ్మల నరసింహారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.



# నూతన వధూవరులని ఆశీర్వదించిన ప్రభుత్వ చీఫ్ వీప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (మే26)**
పెద్దముల్ మండలం కందనెల్లి GPR గార్డెన్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ యాదవ్ సోదరుడు పారిశ్రామికవేత్త కోహిర్ రాజు-మంజుల ల కూతురు మౌనిక,మధుసూదన్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి విరితో పాటు సీనియర్ నాయకుడు బలవంత్ రెడ్డి,గడ్డలి రవి,కేశవ్,బిర్కెట్ రఘు,ఆయూబ్ ఖాన్,సంకేత్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.



# మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న పడమటి జగన్మోహన్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.25) జనసముద్రం న్యూస్**
భువనగిరి పట్టణంలోని పదో వార్డులో 96వ బూత్ లో నరేంద్ర మోడీ ప్రతినెల జరిగే మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు ఉమా శంకర్ రావు,బిజెపి జిల్లా కార్యదర్శి వైజయంతి,భరత్,రమేష్,వార్డ్ పెద్దలు పాల్గొన్నారు.



# నూతన వధూవరులని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (మే26)**
పెద్దముల్ మండలం కందనెల్లి జిపిఆర్ గార్డెన్ లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ పెద్దేముల్ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ యాదవ్ సోదరుడు పారిశ్రామికవేత్త కోహిర్ రాజు-మంజుల ల కూతురు మౌనిక-మధుసూదన్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తల్లి మాజీ జెడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి వీరితో పాటు సీనియర్ నాయకులు తధితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో భాద పడుతున్న సోషల్ మీడియా వారియర్ కిరణ్ కుమార్ ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (మే26)**
పెద్దేముల్ మండల్ నర్సాపూర్ గ్రామానికి చెందిన సోషల్ మీడియాలో ఇదివరకు పనిచేసిన కిరణ్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్నీ తెలుసుకొని చేవెళ్ల లోని పిఎంఆర్ హాస్పిటల్లో చికిత్స చేయించిన పట్నం మహేందర్ రెడ్డి చికిత్స అనంతరం వారి నివాసానికి వెళ్లి కిరణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వారితో పాటు సీనియర్ నాయకులు డివై నరసింహులు,మాజీ సర్పంచ్ బలవంత్ రెడ్డి,బిర్కెట్ రఘు,లేబర్ సెల్ తాండూర్ పట్టణ ప్రెసిడెంట్ అయ్యుబ్ ఖాన్,సంకేత్,ఎల్లప్ప,పవన్ కుమార్,జి.మల్లేశం,గోపాల్, నవీన్ మరియు తదితరులు ఉన్నారు



# అనంతపురం గంగమ్మ భక్తులకు దివ్యమంగళ రూప దర్శనం



● **గంగమ్మను దర్శించుకున్న వేల మంది భక్తులు**

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 25**
లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం లో వెలసిన అనంతపురం గంగమ్మ తల్లి ఈరోజు భక్తులకు సర్వమంగళ రూపంలో దర్శనమిచ్చింది సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులు ఉదయం 5 గంటల నుంచి అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్ లో వేచి ఉన్నారు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు చీర,సారే, జంతు బలులిచ్చి బంధువులనీ, స్నేహితులని పిలిచి విందు బోనాలు వడ్డించుకున్నారు.

# దశ దిన కార్యక్రమం లో పాల్గొన్న సురేష్ నాయక్

**జనసముద్రం న్యూస్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి:**
ఆదివారం నాడు తిరుమలాయపాలెం మండలం,హైదర్ సాయిపేట,పడమటి తండా గ్రామంలో గుగులోత్. సోటి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొనీ వారి చిత్ర పటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ నాయకులుచీమ్ల,రాంబాబు, రవి,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (మే26)**
పెద్దేముల్ మండల కేంద్రంలో కందనెల్లి గ్రామంలో ని కిరణ్ ఫామ్ హౌస్ లో నిర్వహించిన ఆయన సోదరి సిసిలియా రాణి-లెనిన్ కూతురు ఏంజేల్ నూతన వస్త్రధారణ లో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి విరితో పాటు సీనియర్ నాయకుడు బల్వంత్ రెడ్డి,వెంకటరెడ్డి, మధుసూదన్ రెడ్డి,గడ్డలి రవీందర్,మాజీ సర్పంచ్ కేశవ్,బిర్కెట్ రఘు,ఆయూబ్ ఖాన్,సంకేత్,వహీద్ తదితరులు పాల్గొన్నారు.